# 33. సోమశిర నాయనారు

సోమశిరనాయనారు తిరువాంబూరులో నివసించే బ్రాహ్మణుడు. శివభక్తిపరుడు. శివభక్తులను సేవించేవాడు. శివభక్తులు ఏకులాల వారైనా సరే - వారిని ఆదరించే వాడు. యాగాలు చేసాడు. ఫలితము నాశింపకయే శివుని కొలిచేవాడు. శివుడికి సం పూర్ణ శరణాగతుడు. ఈ కారణముచే అతనికి శివానుగ్రహము లభించింది.

ఇది ఒక పవిత్రుని జీవితము. ఇందులోపైకి ప్రత్యేకత ఏమియు కనిపించదు. ఆ రోజుల్లో దక్షిణాదిన వున్న పరిస్థితులను మనము గమనించాలి. ఆ రోజుల్లో బ్రాహ్మణు డెవడు ఇతర కులస్థులతో కలిసి తిరుగలేని పరిస్థితి. బ్రాహ్మణుడు వానికి సేవ చేయు టము, ఆలోచనలో కూడా వూహించలేము. ఎంత మహాశివభక్తులైనా సరే. బ్రాహ్మణు డెవడు ఇతర కులస్థులకు సేవ చేయుట కుదరదు. దేవుని భక్తులకు సేవ చేయుటకు చాలా మనోనిబ్బరముండాలి. పట్టుదల వుండాలి.

ఇంక యాగములు ఫలితమాసించక ఎవరునూ తలపెట్టరు. ఒక కోరికతో స్వార్ధ మునకై యజ్ఞమును చేయ సంకల్పిస్తారు.

నాయనారు యాగాలను నిస్వార్ధముగా చేశాడు. తనకై ఏమీ ఆశించలేదు. ఆధ్యాత్మికతతో ఎంతో ఎత్తుకు ఎదిగిపోయినట్లుగా గమనిస్తాము. జ్ఞానపరిధిలో, ఆధ్యా త్మిక దృష్టితో నిజమైన జ్ఞాని అతడు. కర్మయోగి అతడు.

ఇవన్నియుగాక అతనికి గురువు యెడ అప్రతిమాన భక్తి యుంది. సుందరమూర్తి నాయనారు ఈతనికి గురువు. గురుభక్తి మూలాన్ని సాధించలేని దేముంది? అయినా మూర్ఖులు, గర్విష్టులు గురుశక్తి గూర్చి చులకనగా మాట్లాడుతారు. గురు భక్తిని హేళన చేస్తారు.

ఎవరు ఎంత హేళన చేసినా నాయనారు తనదైన పద్ధతిని వీడలేదు. పరమ శివుడు సంతసించి నాయనారుకు అంత్యమున సాయుజ్యమనుగ్రహించాడు.